4. అతడు యిలను పొందిన – అధిక దెబ్బలవలన్
క్షితిని నాకు కలిగెను – స్వస్థత మది రూఢిగా ॥నా నిమి॥

5. రోగముల్ భరించెను – వ్యసనములు వహించెను
బాగుగా నొత్తిడిన్ – బాధలన్ సహించెను ॥నా నిమి॥

6. గాయములను పొందెను – కాయమంత నొచ్చెను
హేయమైన నిందలన్ – ఎలమిలో సహించెను ॥నా నిమి॥

7. ఎదిగె నాయన – మన యెడల దీన వృత్తిని
సదనులమగు ప్రీతితో – సరకు చేయమైతిమి ॥నా నిమి॥

8. తన యనుభవమున్ – మనల దోషరహితులన్
చేయ నుద్దేశించెన్ – ప్రాణమర్పించెను ॥నా నిమి॥

## 666

ప॥ నా ప్రాణప్రియుడా యేసు రాజా
అర్పింతును నా – హృదయార్పణ
విరిగి నలిగిన ఆత్మతోను హృదయపూర్వక ఆరాధనతో – సత్యముగా

1. అద్భుతకరుడా ఆలోచన – ఆశ్చర్య సమాధాన ప్రభువా
బలవంతుడా బ..హు ప్రియుడా
మనోహరుడా మహిమరాజా – స్తుతించెదన్ ॥నా ప్రాణ॥

2. విమోచన గానములతో – సౌందర్య ప్రేమ స్తుతులతో
నమస్కరించి ఆరాధింతున్
హర్షింతును నే పాడెదను – నా ప్రభువా ॥నా ప్రాణ॥

3. గర్భమున పుట్టిన బిడ్డలన్ – కరుణింపక తల్లి మరచునా
మరచినగాని నీవెన్నడు
మరువవు విడువవు ఎడబాయవు – కరుణ రాజా ॥నా ప్రాణ॥

4. రక్షణాలంకారములను – అక్షయమగు నీ యాహారమున్
రక్షకుడా – నా కొసగితివి
దీక్షతో నిన్ను వీక్షించుచు – స్తుతింతును ॥నా ప్రాణ॥



5. నీ నీతిని నీ రక్షణను – నా పెదవులు ప్రకటించును
కృతజ్ఞతాస్తు ...తుల తోడ
నీ ప్రేమను నే వివరింతును – విమోచకా ॥నా ప్రాణ॥

6. వాగ్దానముల్ నాలో నెరవేరెన్ – విమోచించి నా కిచ్చితివే
పాడెదను ప్రహర్షింతును
హల్లెలూయ – హల్లెలూయ ॥నా ప్రాణ॥

## 667

ప॥ నా ప్రియ యేసునిపై ఆనుకొని – అరణ్య మార్గమున
నడుచుటయే – ఆనంద జీవితము ॥నా॥

1. లిల్లిపుష్పం షారోనురోజ – పరిశుద్ధమైన మాదు తండ్రి
పూర్ణరూప సౌందర్యుడే– కీర్తింపతగిన దేవ ॥నా॥

2. కన్యకలు ప్రేమించుదేవ – నా ప్రభునామము పరిమళమే
యేసుని వెనుక వచ్చితిమి – నన్ను ఆకర్షించెను ॥నా॥

3. ప్రేమధ్వజ మెగురుచుండగ – ప్రియునిసముఖము కలుగుటచే
జల్దరు వృక్షము క్రింద కలిగెను – ప్రియుని ఆదరణ ॥నా॥

4. నిద్రించు రాత్రిసమయమునందు – నిత్యం నా ఆత్మ మేలుకొని
నా తలుపు నొద్ద నిలచిన – యేసుని ప్రేమించెదన్ ॥నా॥

5. అగ్నిజ్వాల యేసుని ప్రేమ – మరణమువలె బలవంతమైనది
నీటి ప్రవాహమువలన – ఆప్రేమ చల్లారదు ॥నా॥

6. దీనస్థంభము వలె దిగివచ్చును –దేవకుమారుడు మహిమతో
ఘనులైన వారి రథమువలె పై కెగిరిపోదును ॥నా॥

## 668

ప॥ నా సంకటంబులన్నియు తీరిపోయె
సంహారదూత నన్ను దాటిపోయె

1. గొఱ్ఱెపిల్ల విలువైన రక్తములో
కడుగబడి నేను రక్షణ బొందితిన్ ॥నా సంక॥